క్లుప్తంగా

సామాన్యుడి చేతిలో సోషల్ మీడియా ఆయుధం

ఖమ్మంమయూరిసెంటర్: సోషల్ మీడియా సామాన్యుడి చేతిలో ఆయుధమని, దాన్ని సక్రమంగా ఉపయోగించి ప్రజల సమస్యల పరిష్కారానికి వాడాలని సోషల్ మీడియా జిల్లా నాయకులు వై.విక్రమ్ అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ అధ్యక్షుడు జరిగిన డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా వర్క్‌షాప్‌లో విక్రమ్ మాట్లాడుతూ... సోషల్ మీడియాని ఎలాంటి విలువలు, నిబంధనలు పాటించకుండా ఆర్ఎస్ఎస్, బీజేపీ వాళ్లు ఉపయోగించి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ సోషల్ మీడియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా వేల్పుల మధు, కొకన్వీనర్లుగా సాయికుమార్‌లను ఎన్నుకున్నారు. సంఘం జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, నాయకులు చింతల రమేష్, సత్తెనపల్లి నరేష్, కూరపాటి శ్రీను, శీలం వీరబాబు, పటాన్ రోషిని ఖాన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రఘునాథపాలెం: పరామర్శిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, ఉన్నం రాజశేఖర్, మాగం సైదులు, మోహన్, రెడ్డిమళ్ల బాబురెడ్డి, యడవల్లి నాగరాజు, విజయ్, తిరపతిరావు, రామారావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్ల గ్రామంలో పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని సర్పంచ్ ధారాశ్యాం, ఎంపీటీసీ ఉప్పెర్ల వనజా కొండలరావు ఆధ్వర్యంలో పరామర్శించి తమవంతుగా ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుర్రా భాస్కర్‌రావు, ఉప్పర్ల కొండలరావు అనుబోతు రామస్వామి, నాగేశ్వరరావు, అనుబోతు రామనాథం తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న ముస్తాఫా, రఫీదా బేగం

ఖమ్మం సహకారనగర్: కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు రేణుకాచౌదరి జన్మదినం సందర్భంగా ఆదివారం నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదానం, సర్వమత ప్రార్థనలు నిర్వహించినట్లు పార్టీ నాయకులు ముస్తాఫా, కార్పొరేటర్ రఫీదా బేగంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్వమత ప్రార్థనలు, అనాథాశ్రమాలు, పలు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ



శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో రైసెట్ కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఆదివారం సంస్థ డైరెక్టర్ నవీన్‌బాబు సర్టిఫికెట్లు, టూల్‌కిట్లు అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. బ్యూటీ పార్లర్‌లో ఉచిత శిక్షణ ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతుందని, ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న వారికి శిక్షణా కాలంలో రోజువారీ వేతనం కూడా ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ అర్చనాదేవి, రచ్చ. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి, భోళా శంకర్
వినోద	జైలర్
సాయిరాం	భోళా శంకర్
ఆదిత్య	బ్రో
శ్రీనివాస	భోళా శంకర్
సుందర్	ఉస్తాద్

- ఖమ్మం గాంధీచౌక్

తిప్పలు తప్పాయి..

పల్లెగూడెం-మంగళగూడెం రోడ్డుకు మహర్దశ

- డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.55 కోట్ల నిధులు మంజూరు
- తీర్థాల చప్టా వద్ద రోడ్డు కం బ్రిడ్జి
- తప్పనున్న వాహనదారుల ఇబ్బందులు



పల్లెగూడెం-మంగళగూడెం రోడ్డు

ఖమ్మంరూరల్: పల్లెగూడెం- మంగళగూడెం రోడ్డుకు మహర్దశ పట్టింది. డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ. 55 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ఇంతకాలం పెరిగిన వాహనాల రద్దీ ఒక వైపు ఇరుకు రోడ్ మరో వైపు ఉండటంతో ప్రయాణికుల, వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం రోడ్డుపై వాహనాల రద్దీ బాగా పెరిగి తరచూ ట్రాఫిక్ జాం కావడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఐదేళ్ల క్రితమే ప్రభుత్వం సింగిల్‌గా ఉన్న రోడ్డును డబుల్‌రోడ్డుగా మార్చడానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సూచనలతో అధికారులు రోడ్డు నిర్మాణాని అయ్యే ఖర్చు, రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో ప్రభుత్వం రూ.55కోట్లు నిధులు మంజూరు చేసింది.

తీరనున్న వాహనదారుల ఇబ్బందులు..

ఇదిలా ఉండగా రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు వెడల్పు లేకపోవడంతో ఇంతకాలం తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం, పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నిత్యం ఈ రహదారిలో పల్లెగూడెం నుండి గోళ్లపాడు, తీర్థాల, మంగళగూడెం నుండి మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని పలు గ్రామాలకు వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. అదే విధంగా ఇదే మార్గంలో గ్రానైట్ ఫ్యాక్టరీలు, క్వారీలు ఉండటంతో పెద్ద వాహనాలు కూడా వస్తూ పోతుంటాయి. రోడ్డు ఇరుకుగా ఉండటంతో రద్దీ బాగా ఉండి ఒక్కోసారి గంటల తరబడి ట్రాఫిక్ జాం అయి వాహనాలు ఆగిపోతున్నాయి. దీంతో సరైన సమయానికి వాహనదారులు గమ్యాలకు చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ప్రతీ ఏటా తీర్థాలలో మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులు జరిగే ఉత్సవాల్లో దాదాపు లక్షన్నర మంది భక్తులు వస్తుంటారు. ఇక ఆ సమయంలో రోడ్డుపై ట్రాఫిక్ జాంతో గంటల తరబడి అయి అటు అధికారుల, ఇటు భక్తుల పాట్లు అన్నీ ఇన్నీ కావు. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు పోలీసులు నానా తంటాలు పడాల్సి ఉంటుంది. ప్రస్తుతం రోడ్ నిర్మాణానికి లైన్ క్లియర్ కావడంతో ప్రయాణీకులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తీర్థాల వద్ద రోడ్ కం చెక్‌డ్యాం..

ఇదిలా ఉండగా ఆకేరుపై నుంచి ప్రతీ ఏటా వచ్చే వరద వృథాగా మున్నేటిలో కలిసి కృష్ణా నది పాలవుతోంది. దీంతో ఇక్కడ చెక్‌డ్యాంక్ కం బ్రిడ్జి నిర్మాణం చేపడితే ఇటు నీటి నిల్వతో పాటు రోడ్ నిర్మాణం కూడా జరిగి అన్ని రకాలుగా ప్రయోజనం కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇక్కడ పనులు చేపట్టనున్నారు. అదీగాక ఇంతకాలం తలాపునే ఉన్న ఆకేరు ప్రతీ ఏటా వర్షాకాలంలో ఆకేరు వరదనీరు ఇక్కడ పోటెత్తడంతో నాలుగైదు రోజులు ఖమ్మం నుండి మంగళగూడెం ఇతర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇప్పుడు చెక్‌డ్యాం కం బ్రిడ్జి నిర్మాణంతో సాగునీటి ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

మంజూరుపై హర్షం.

నాలుగేళ్ల క్రితమే రోడ్ మంజూరుకు అధికారులు ప్రతిపాదనలు పంపినప్పటి నుండి ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణంపై రాజకీయ నీలినీడలు కమ్ముకుని కావాలనే కొంతమంది రాజకీయ నాయకులు రోడ్ నిర్మాణానికి అడ్డుపడ్డారు. వాస్తవంగా ప్రస్తుతం రోడ్డు ఉన్న పొజిషన్‌లోనే డబుల్‌రోడ్ నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందు కోసం ఆయా గ్రామాల తరపున రోడ్డు వెడల్పు వల్ల తమకేమీ అభ్యంతరం ఏమీ లేదని తీర్మానాలు పంపడంతో రోడ్డు నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జేపీఎస్‌లలో టెన్షన్.. టెన్షన్

- నేడు అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పనితీరు పరిశీలన
- తొలివిడతలో ఐదు గ్రామాల ఎంపిక



మండలంలోని పంచాయతీ కార్యదర్శులు

నేలకొండపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగేళ్లు పూర్తి చేసుకున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియ ఖమ్మం జిల్లాలో మొదలైంది. అందులో భాగంగా నేలకొండపల్లి మండలంలోని ఐదు గ్రామాల్లో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల విభాగం) క్షేత్ర స్థాయిలో పని తీరు పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల పాటు శ్రమించిన జేపీఎస్‌లో టెన్షన్ మొదలైంది. మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉండగా వారిలో నాలుగేళ్లు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 17 మంది మాత్రమే ఉన్నారు. కాగా వీరిలో తొలివిడతగా ఆచార్లగూడెం, ఆరెగూడెం, మోటాపురం, చెన్నారం, మంద్రాజుపల్లి గ్రామపంచాయతీలను ఎంపిక చేశారు. సోమవారం అదనపు కలెక్టర్ ఈ ఐదు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించనున్నారు. శ్మశానవాటిక నిర్వహణ, డంపింగ్ యార్డ్ వద్ద శుభ్రత, నర్సరీలు, అవెన్యూ ప్లాంటేషన్, పచ్చదనం పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, పల్లె ప్రగతి, తాగునీటి సరఫరా ఎలా ఉంది అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

పనితీరుకు తగ్గట్టు మార్కులు..

పంచాయతీ కార్యదర్శుల పనితీరుకు మార్కులు కేటాయించనున్నారు. అంశాల వారీగా మార్కులు కేటాయించారు. వీటిలో కనీసం 70 మార్కుల కుపైగా వస్తేనే వీరిని శాశ్వత ఉద్యోగులుగా ఎంపిక చేసి నియామకపత్రాలను అందిస్తారు. దీంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగేళ్ల పడ్డ కష్టంకు ఫలితం దక్కుతుందా లేదా అనే టెన్షన్ నెలకొంది. కాగా సోమవారం ఐదు పంచాయతీలను అదనపు కలెక్టర్ పని తీరు పరిశీలించగా మిగిలిన కోరట్లగూడెం, సుర్దేపల్లి, పైనంపల్లి, బుద్దారం, రామచంద్రాపురం, శంకరగిరితండా, అప్పలనరసింహాపురం, అనాసాగారాం, కట్టుకాసారాం, అమ్మగూడెం పంచాయతీలను జెడ్పీ సీఈవో పరిశీలించనున్నట్లు తెలిసింది.

పాలేరులో అభివృద్ధి శూన్యం



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి: బీఆర్ఎస్ పాలనలో పాలేరులో జరిగిన అభివృద్ధి శూన్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. మండలంలోని బోదులబండలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... పాలేరులో అభివృద్ధి కంటే అధికార దుర్వినియోగం ఎక్కువగా జరిగిందన్నారు. మండలానికో షోడోలు పాలన సాగించారన్నారు. అవినీతి గురించి మాట్లాడితే అక్రమంగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మున్నేరు వరదలతో పాలేరు డివిజన్ లో అనేక ప్రాంతాల్లో ఆస్తి, ప్రాణనష్టం జరిగిందని అన్నారు. వారికి తక్షణమే రూ.50 వేలు ఇవ్వాలన్నారు. రానున్న ఎన్నికల్లో దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ఈ విలేకర్ల సమావేశం లో ఎంపీటీసీ కట్టికోల సుధాకర్ నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ గెలుపు ఖాయం



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

కూసుమంచి: రానున్న ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో బీఎస్పీదే గెలుపని పాలేరు అసెంబ్లీ ఇన్‌చార్జ్ అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు గత ప్రభుత్వాలు ఏ ఒక్కటి కూడా జనాభాలో అధిక శాతమున్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం ఇవ్వలేదన్నారు. అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం ఒక్క బీఎస్పీతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను బీఎస్పీ గెలిచిన తరువాత పరిష్కరిస్తామని, బహుజనులకు సామాజిక న్యాయం చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ పీసీ.వీరస్వామి, గిరిజన సంఘం నాయక్ బీక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం.

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని నూతక్కి గంగాధర్ రావు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. పలు రోగాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. డాక్టర్ అనుదీప్ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి అవసరమైన రక్తపరీక్షలకు సెంట్రిఫ్యూజ్‌ను శ్రీ మల్లికార్జున మెడికల్ షాపు నిర్వాహకుడు ఓరుగంటి నారాయణరావు వితరణగా అందించారు. రోగులకు ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలప్‌మెంట్ వారు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరికొండ ఉమామహేశ్వరీ, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, గ్రామీణ వైద్యులు నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా, ఈగ అనిల్‌కుమార్, నూతక్కి గంగాధర్ సేవా కమిటీ ప్రతినిధులు ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, దండా సూర్యానారాయణ, వల్లంచెట్ల భాస్కర్‌రావు, మార్తి కొండలరావు, అబ్దుల్, నరసింహరావు, అపర్ణ, సైదారావు, సామాల మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 1న మెగా ఆత్మీయ సమ్మేళనం



సన్నాహక సమావేశంలో పూర్వ విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని శాంతినగర్ స్కూల్, ఏఎస్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని అక్టోబర్ 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు సీనియర్ కార్పొరేటర్, పూర్వ విద్యార్థి కర్నాటి కృష్ణ అన్నారు. ఆదివారం నగరంలోని శాంతినగర్ స్కూల్‌లో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు సంఘం సజీవంగా ఉండే విధంగా బైలా రూపొందించడం జరుగుతోందని, విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులుగా తాను వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. వివిధ వృత్తులు, ప్రాంతాల్లో స్థిర పడ్డ వారు సుమారు 800 మంది ఇప్పటికే సమూహంలో చేరి సజీవమైన సంఘం నిర్మాణంకు అమూల్య మైన అభిప్రాయాలు, సలహాలు అందిస్తున్నారన్నారు. అందరి ఆలోచన సూచనలు పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 1 న శాంతినగర్ లో పూర్వ విద్యార్థుల మేఘా కలయిక ఏర్పాటు చేశామన్నారు.

స్టీరింగ్ కమిటీ ఎన్నిక..

సమావేశం అనంతరం స్టీరింగ్ కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కర్నాటీ కృష్ణ, గౌరవ సలహాదారులుగా బానోత్ బస్కి నాయక్, మక్బూల్, వంజాకు లక్ష్మీనారాయణ, విజయ్, పాలీ స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడిగా బోగా గిరి, కార్యదర్శి గా తౌఫిక్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా ఖలీక్, జయరాజ్, ఉమ్మినేని రాంబాబు, శనగపాటి మురళీకృష్ణ, సహాయ కార్యదర్శి గా ఆమంచి శర్మ, గౌస్ టీచర్, మల్లయ్య, కోశాధికారిగా చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా గౌస్ భాయ్, బానోత్ చంద్రం, కొలిపాక గంగాధర్, కమర్తపు రవీందర్, పాలడుగు సత్యం తదితరులను ఎన్నుకున్నారు.

పార్టీ అభివృద్ధికి సహకరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 25వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ జి.చంద్రకళ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ డివిజన్ మహిళ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి మహిళ కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు తన్నీరు శోభారాణి, కొల్లు పద్మ, రమా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలలో ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో తమ విద్యార్థిని ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాలల డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ విద్యార్థిని బి. శ్రీలాస్యను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అండర్ 11 విభాగంలో బి.శ్రీలాస్య ప్రథమ స్థానం, కె.కుశాలిరెడ్డి ద్వితీయ స్థానం, అండర్-7విభాగంలో దక్షిత్ కుమార్, అండర్-11 బాలుర విభాగంలో లోకేష్, పి.గౌతమ్ శ్రీనివాస్‌లు ద్వితీయ స్థానం సాధించారన్నారు. ఇందులో గెలిచిన క్రీడాకారులు సెప్టెంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ల బాధ్యులు జి.జ్యోత్స్న, గోపికృష్ణ. పాఠశాల సిబ్బంది చార్లెస్, ముస్తఫా, సందీప్ ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ సంబురాలు



ఖమ్మంమయూరిసెంటర్: తీజ్ వేడుకల్లో పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మంఅర్బన్: తీజ్ బుట్టలతో చిన్నారులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్ బాలపేటతండాలో తీజ్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన యువతలు బుట్టల్లో నానబెట్టి వారం రోజులు పాటు ప్రత్యేకంగా రోజు ఆటపాటలతో సందడిచేసి బుట్టలోని విత్తనాలు మొలకెత్తిన తర్వాత వాటిని ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని గిరిజనులతో నాట్యమాటాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లకావత్ సైదులు, మల్లీదు జగన్, నాయకులు ఆశోక్,గోపి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 32వ డివిజన్ జహీర్‌పురతండాలో కార్పొరేటర్ డోన్‌వాన్ సరస్వతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ నీరజ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. డోన్‌వాన్ నరేష్, జడపోడ్ వెంకటి, విజయ్, శ్రీను, నాగన్న, భీక్షం, బిక్కు, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం స్వర మాధురి కల్చరల్ యూనిట్ నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. మధుర గాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, మహ్మద్ రఫీలు ఆలపించిన పాటలను తెలుగు, హిందీ భాషల్లో పాడి ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెంకు చెందిన నిర్మల కామేష్ తెలుగు, హిందీ బాషల్లో పాటలు పాడి అలరించారు. స్వర మాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తం, నిర్వాహకులు పున్నయ్య, ఎస్‌కె ఇమామ్, యండీ జాఫర్, కె జనార్దన్ తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాయకులు, నిర్వాహకులు ఆకుల గణపతి, యస్ ప్రకాష్, యండి అహ్మద్ ఖాన్, ఇమ్మాన్యేల్, మాలతి పాల్గొన్నారు.

పొంగులేటి పర్యటన



నివాళులర్పిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం నగరంలో పర్యటించారు. మాజీ ఎంపీ యలమంచిలి రాధాకృష్ణ మూర్తి భార్య సరళ దేవి ఇటీవల చనిపోగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేవతి సెంటర్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన వికలాంగుల సంఘం నాయకుడు నాగరాజును పరామర్శించి ఓదార్చారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన రిటైర్డ్ టీచర్ల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, గుమ్మా రోశయ్య, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్, మలీదు జగన్ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ'కలయిక

కూసుమంచి: మంలంలోని ప్రగతి విద్యాలయంలో 1994-95 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఖమ్మంలోని శ్రీశ్రీ హోటల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాటి వారి గురువులైన కట్టా శేఖర్‌రావు, అర్వపల్లి వీరస్వామి, దేవులపల్లి వెంకటరమణ, మక్కపల్లి రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు కట్టా శేఖర్‌రావుతో పాటు ఇతర ఉపాధ్యాయులు మాట్లాడారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, నాగిరెడ్డి రవీందర్‌రెడ్డి, దాసు భాస్కర్, అనిల్, ఆనంద్‌కుమార్, ఉపేందర్, సునీత, ఇందిర, ఆదిలక్ష్మీ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు అవగాహన



దుస్తులు, బ్యాగులు అందజేస్తున్న జవ్వాద్

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 16న ఖమ్మం నుంచి ఉమ్రాకు వెళ్లే యాత్రికులకు ఖమ్మం తవ్వాఫ్ టూర్ అండ్ ట్రావెల్స్ హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ ఆధ్వర్యంలో ఖమ్మం కార్యాలయంలో ఆదివారం హఫీజ్ జవ్వాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యాత్రికులకు కుట్టులేని దుస్తులు, ట్రావెల్ బ్యాగులు, షోల్డర్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మానవ జీవితంలో ఒక్క సారైనా ఉమ్రా హజ్‌యాత్ర చేసి తమ జన్మ సార్థకత చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మతల్లి బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లేపల్లిలో ముత్యాలమ్మతల్లి బోనాల పండుగను ఆదివారం గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళతాళాలతో వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాషబోయిన శైలజ, ఉపసర్పంచ్ బాషబోయిన వీరన్న గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.